ఇంట్లోనూ, అవతల సుందరరామశాస్త్రి ఇంట్లోనూ విచారానికి అంతం ఉం
డదు. ఏడ్చుకొంటూ శాస్త్రి భార్య సోమిదేవమ్మ ఒక కిరసనాయిల్ బుడ్డి
తిరగదోస్తుంది. దానితో ఇల్లు నిప్పంటుకుంటుంది. బాపలు ఎవరిళ్ళువారు
చూచుకుంటూ ఉంటే, మాలలు తెగువ చేసి సుందరరామశాస్త్రినీ అతని
భార్యనూ మంటలలో భస్మం కాకుండా రక్షిస్తారు. అప్పటికి బోధపడు
తుంది శాస్త్రికి-మాలలుగూడా మనుష్యులే అని. ధర్మశాస్త్రాల్లో పరీక్షిం
చాడు. ఎక్కడా నిషేధం కనబడలేదు.

తిరువాన్కూరూ, ఇందోరూ ప్రయత్నాలు చౌదరీ చూపించాడు.
తన అధీనంలో ఉన్న కోవెల్లో మాలలకు ప్రవేశం ఇస్తానన్నాడు. పత్రికల
లో ప్రకటించాడు. వైశాఖశుద్ధ ఏకాదశి సోమవారం మహోత్సవాని
నిర్ణయించాడు.


మల్లికార్జునశర్మా అతని జట్టూ కట్టి ప్రారంభించారు. చౌదరీ
ముందు కాళ్ళ బంధం వెయ్యడానికి పోలీ
సుకు తెలియపరచి సాయం కోరాడు.

కలకత్తా రేడియోలో నాగరాజా
శం పాలకా వింటారు శాస్త్రిగారి దేవా
లయ ప్రవేశ అభిప్రాయం. వారు ము
గ్గురూ బయలుదేరుతారు స్వగ్రామానికి.

ఇక్కడ మల్లికార్జునశర్మ, జట్టుఅంతా
శాస్త్రితో వాదానికి వస్తారు. శాస్త్రి
పట్టు విడువడు. ఒక బ్రాహ్మడు కోపం
అపుకోలేక శాస్త్రిని కత్తితో పొడవడా
నికి వస్తాడు ఇంతలో—.

తక్కినది తెరమీద చూడదగినదే గాని
అచ్చులో చూడవలసింది కాదు.








# పాటలు - పద్యములు

కాంగ్రెసువాలంటీర్లు-ప్రభాతభేరీకీర్తన

(1)



లేరా లేరా నిద్దుర మానర
హరిజనవీర కుమారా ॥లేరా॥

ానవులే నిను మాల మాల యని
ారము చేసిరి కాదా
లు చాలు నీ సంఘోన్నతికై
ను బూనగ రాదా ॥లేరా॥

మహాత్ముని దీవెన వేడూ
నీదని చూడూ
నడుము కట్టిన నిన్ను
వా రెవరూ ॥లే

శ్రీ

(2)

## చౌదరి - పద్యం

ప్రాయమునందు పిన్న ప్రతిభావిభవంబునమిన్న, పావన
న్యాయముగాంచి ఈ హరిజనావళి గావగ నెంచి కోవెలల్
మూయుట పాడిగాదు తలుపుల్ తెరువుండని యాజ్ఞచేసె, వ
హ్వాయని లోకులెన్న తిరువాన్కూరు భూవరు డెంత ధన్యుడో

## చౌదరి - గాంధిజీ గీతం (3)



కొల్లాయి గట్టితే నేమి ॥
మా గాంధి మాలడై తిరిగితే నేమి ॥కో
వెన్నపూసామనసు కన్నతల్లి ప్రేమ
వండంటి మోముపై బ్రహ్మ తేజస్సు ॥కో॥
నాల్గు పరకలపిలక నాట్యమాడే పిలక
నాలుగూ వేదాల నాణ్యమెరిగినపిలక ॥కో॥
బోసినోర్విప్పితే ముత్యాల తొలకరే
చిరునవ్వు నవ్వితే వరహాల వర్షమే ॥కో॥
చకచక నడిస్తేను జగతి కంపించేను
వలుకు పలికీతేను బ్రహ్మవాక్కేను ॥కో॥

## శివరాత్రి వుత్సవ - కీర్తన (4)

హరిజనులు

జై మహాదేవ్ జై మహాదేవ్
కామహరా అపరా ॥జై॥
మానవులే మము చేరగ నీయరు
మాలల మనుచు నిందేల
మాగతినే అరయవా
ఈశ శివా భవనాశహరా మహాదేవ్ ॥జై॥

బ్రాహ్మణులు

ఫాలవిలోచన పాలితమౌని జనా
నాగవిభూష శైలసుతా వినుతా
దేవనుతా రజతాచలవాస శివా
నీలగళా రజనీకరమౌళి హరా ||జై||

వాలంటీయర్లు

సర్వసమానుని సదనము చేరగా
తగదని యనదగునా
వారు వీరు నొక దేవుని సుతులను
భావము గన వలదా ||జై||

సినిమా పార్టీ

కాశీపట్నం । సూడరబాబు
మాళీవ్యాను । సూడరబాబు
గంగానదినీ । సూడరబాబు
విశ్వేశయ్యను । సూడరబాబు
అన్నపూర్ణను । సూడరబాబు
స్నానఘట్టమూ । సూడరబాబు
పండరి బ్రాహ్మల । సూడరబాబు
సూసిమోక్షం । పొందరబాబు
చలబిల చలబిల । చలబిల చలబిల ||జై||

కమ్మభజన పార్టీ

పరాత్పరేశుని పదములు మదినిడ
పాపము తొలగును వినరయ్యా ||జై||

హరిజనులు

ఆకలిదప్పుల నన్నిటి సొరుకు
ఆరడి చేయను దేవా
పావనమౌ నీ గుడిలో
పాదము పెట్టగ నిమ్ము హరా ||జై||

బిచ్చగాండ్రు

సాధుల మాటలు పెదల మాటలు
సరియని మది గనుమా
వేద శాస్త్రముల వల్లను తేలిన
వాదమిదే గాదా
ధర్మంబే క్షేమంబౌ
ద్రోహంబే నాశంబౌ ||జై||



హరిజనులు

అన్నము పున్నెము నేరని వారని
ఆరయు రిది తగునేమో
ఘోరముతొ బాధలతో
గుందినవారము గాదె శివా మహదేవ ||జై||

గోపికా గీతం

శంప

నల్లవాడే గొల్లపిల్లవాడే చెల్లి
కల్లగాదే వాని వల్లొ జిక్కితినే ||నల్ల||

అన

వచ్చినాడే తోట జొచ్చినాడే అక్క
చొచ్చి నీదౌ మనసు ముచ్చిలించాడే ||నల్ల||

శ ం ప

ఆగినాడే పొదల దాగినాడే మనసు
రాగబంధము చేసి లాగికొన్నాడే ||నల్ల||

అ న

చూచినాడే మోము దాచినాడే నీదు
దాచుకున్నా వలపు దోచుకున్నాడే ||నల్ల||

శ ం ప

ఊదినాడే మురళి చేదినాడే వలపు
నాదుమది తనరూపు మీదు నిలిపినాడే ||నల్ల||

శ ం ప - అ న

పాడుకుంటూ మాట లాడుకుంటూ నన్ను
చూడవా దయనంచు వేడుకుంటూ ||నల్ల||

## నాగరాజ (గీతగోవిందంలోని ఒక కీర్తన) (6)

సా విరహే! తవదీనా! కృష్ణా! సా విరహే! తవదీనా
మాధవ మనసిజ విశిఖభయాదివ భావనయా త్వయి లీనా ||సా||
అవిరళ నిపతిత మదన శరాదివ భవదవనాయ విశాలం
సహృదయ మర్మణి ధర్మ కరోతి సజలనళినీదళ జాలం ||సా||
కుసుమవిశిఖ శరతల్ప మనల్ప విలాస కలాకమనీయం
వ్రతమివ తవ పరిరంభసుఖాయ కరోతి కుసుమశయనీయం ||సా||

## దేశసేవికలు - (కాంగ్రెసు వాలంటీయర్లు) (7)

### కదురు గీతం

వడుకు వడుకు కదుర-వడుకవే కదురా
వడికి మాదారిద్ర్య-మడపవే కదురా
కట్టుగుడ్డకుకూడ-కరవాయె కదురా
పొట్టకూటికి దిగులు-పొందితిమి కదురా|| ||వ||

నిన్ను గుర్తించలేకున్నాళ్ళు కదురా
నిత్యదారిద్ర్యంబు-నెరపితిమి కదురా
ఆ కొన్న మాయా త్రి-నార్చెదవు కదురా ||వదుకు||
నీకు సాటెవ్వరే-లోకాన కదురా

## డైలాగు - సాంగు

శ ం ప

వేణుమనోహర గానము నేనీ ||వేణు||
వేళను నొచగ లేదాలేదా

నా గ

చూడని నిముసమె ఏడుగ దోచును
సుదతీమణి రయేమో

శ ం ప

వేణుమనోహర గానము నే నీ ||వేణు||
వేళను నోచగ లేదాలేదా

నా గ

జగము సర్వమును వెగటుగ దోచును
ఛానలేని ఒకక్షణమైనా
మనోభావములు మనమున లయమౌ
మాటలు నోటను రావూ

శ ం ప

అనుధారసము ఆనగలేని ||వేణు||
ఆరటమూ బ్రతుకేనా

నా గ

ఆరట మన్నది నీకా లేకా
ఆటమట గుమిలెడు నాకా

శ ం వ - నా గ

వేణుమనోహర గానము మే మీ
వేళను నోచితి మాహో ఆహా

అ న

ఆరట మన్నది నీకా నీకా
ఆటమట యనునది నీకా

అనసూయ

నిశ్చల సత్వములో జతగూర్చిన
నెంతో శక్తివంతంబౌ ప్రేమము ||నిశ్చ||
దేవతలైనను దానిధాటికిని
లోబడి పోవలసినవారే ||నిశ్చ||

ప్రేమగీతం

నా గ

ఆమబ్బు యీ మబ్బు ఆకాశమధ్యాన
అద్దుకున్నట్లు మన మైక్యమౌదామే||

అ న

చిలిపి చేష్టలు చేయ చెట్టునకు గట్టిరా
చిన్ని నాముద్దుకృష్ణా! ని న్నో,
చిన్ని నా ముద్దుకృష్ణా

శ ం వ

ఆ తీగె ఈ తీగె అడవి పొదరింటిలో
అల్లుకున్నట్లు మన మైక్యమౌదామె||

అ న

శ్రీకృష్ణ నిను నన్ను చేర్చి చెట్టునగట్ట
చిలిపి చేష్టలు జేతువా యెన్నో,
చిలిపి చేష్టలు జేతువా||

చా గ

ఆవాగు ఈవాగు అడ్డాలకోనలో ||అ||
యేకమైనట్లు మన మైక్య మౌదామె||

అ ప

చిలిపి చేష్టలు చేయ చెట్టునకు గట్టిరా
చిన్ని, నాముద్దు కృష్ణా! ని న్నూ
చిన్ని, నాముద్దు కృష్ణా||

## కాంగ్రెసు వాలంటీయర్లు - ప్రబోధకీర్తన

10

మాలలు మాత్రము మనుషులు కారా
భారతపుత్రులు పేరా
ఏడుకోట్ల హరిజనులే తొలగిన
ఏమగు మతమని కానరా ||మా||
ఈ భేద మేలా సుజనులారా భేద మేలా
మాలను కోసిన రక్తము రాదా
నీలో నున్నది పాలా
మానరోషములు అనురాగములును
మాలకు కలవన పేలా ||మా||
ఈ భేద మేలా! సుజనులారా! భేదమేలా
సుందర భారత జననిముఖానా
ఇట్టి కళంకము తగునా
అంటుదోష మట యిక నీజగమున
ఏయెడ కనుగొన నగునా ||మా||
ఈ భేద మేలాసుజనులారా భేదమేలా

## రమణమ్మ

(12)

కూలీలందరు ఏకము గావలెరా
పేదల ఆకలి ధారుణబాధలు
రోదనబాపగ రెండీ రండీ ॥కూ॥
మనుషుల లెక్కకు మీరు రారా
ఆలుబిడ్డలును మీకును లేరా
అయినా యిటులా ఆకలితోడా
మాడి మాడి మను కర్మ మిదేలా ॥కూ॥
కులికెడు లోకుల భోగాలన్నీ
కూర్చిన కష్టము మీదే గాదా
అయినా కడుపే నిండదు మీకే
ఆర్తియేల యీయాతన లేలా ॥కూ॥

## నాగరాజు పద్యం - (పాండురంగ మాహాత్మ్యము నుండి)

(13)

ఉ॥ ఈ కడజాతి నాలికి హిహీ! పరి దేవుడు చిక్కెనంచు నన్
రాకకు ఘోకకున్ జనవరంపర కెంపగు చూడ్కి జూచి యం
బూకృత మాచరించుటకు బుద్ధి దలంక కళంకముక్త చం
ద్రాకృతి బొల్చు నీముఖమునం దమృతస్థితి గాంచి మించగా॥

(14)

## శంపాలత - కీర్తన

లేదా! ఆశా;
పాపిని నేనా! బ్రతుకిం కేలా! ॥లేదా॥
కలదా యీపై గతియేదైనా
పాపిని నేనా! బ్రతుకిం కేలా ॥లే

ఏ యాశలతో ఇక జీవనమూ
చీకటిరేయే జగమంతానూ
పాపిని నేనా! బ్రతుకింకేలా|| ||లేదా||

## హ రి జ నా లు

జాతర సేతమురా (దేవత) ||జా||
ఎనుపోతునేసి మన పోలేరమ్మకు ||జా||
కల్లూసారై తాగితెగానీ
తాగితూలితెగానీ
పిల్లల్నె మేకల పేరిమతో జూసే
తల్లినూపుమరి నల్లగ గాదూ ||జా||

వన్నెచిన్నెల కన్నెలగూడీ
సేయిసేయి కలిపేసీ
బామతో సరసాలాడుసువుంటే
బూమిసార ముపొంగును గాదా ||జా||

నేడు సస్తిమా రేపే రొండూ
నేడు వూరుకో నేలా
ఏడుక తాగును సేడెలతోడా
కూడియాడుకో తగదా రేరా ||జా||

6

||లేదా

...గదా ఇంత నీచతనూర్చి
...షలకు అల్లాడజేసి